# మౌనం

## శ్రీమతి న్యాయపతి కమలారాంజీ




“మమ్మీ! జయంతి ఆంటీ వచ్చింది” గట్టిగా కేకేసి అవతలకి తుర్రుమన్నాడు అభి. ఏడేళ్ళవాడు! ఆటల మీదే దృష్టి!

నేను హాల్లోకి వచ్చాను. జయంతి కాలేజీలో నా క్లాస్‌మేట్. మేం చాలా క్లోజ్‌గా వుండేవాళ్ళం అప్పుడు. ఇప్పుడు కూడా మా ఇంటికి దగ్గరగానే వుండడంచేత అప్పుడప్పుడు వస్తూ ఉంటుంది.

“జయంతీ! రా, కూర్చో,” జయంతి నవ్వుతూ వచ్చి కూర్చుంది.

“ఎప్పుడూ పనేనా మాధవీ!”

“ఏం చెయ్యమంటావు. ఇల్లు అన్న తర్వాత పని తప్పదుకదా!”

“పనిమనిషి లేదా?”

“లేకేం, వుంది. కానీ కొన్ని పన్లు కొందరు చేస్తే బాగుండవు. ఉతికి ఆరేసిన బట్టలు నేను మడతపెట్టుకుంటేనే నాకు నచ్చుతుంది. అలాగే.. అది తోమిన స్టీలు సామాన్లన్నీ రాక్‌లో నేను సర్దుకుంటేనే నాకు తృప్తి. “పని” అన్నది చేస్తూవుంటే అలా ఏదో పని కనిపిస్తూనే వుంటుంది నాకు! పని చెయ్యడంతోనే నాకు చెప్పలేని ఆనందం కలుగుతుంది జయంతీ! మన స్వహస్తాలతో కమ్మగా వంట చేసి భర్తకి, పిల్లలకి వడ్డించి వాళ్ళు తింటూంటే వాళ్ళ మొహాల్లో కనిపించే సంతోషం.. పనిమనిషి చేత రవిశంకర్ పార్లర్ నుండి మినీ మీల్స్ తెప్పించి పెట్టిస్తే వుంటుందా చెప్పు! ఛాన్స్ దొరికింది కదా అని ఏదో వాగేస్తున్నాను. ఏమిటి విశేషాలు చెప్పు.”

జయంతి కొంచెం చిన్నబుచ్చుకున్నట్టుగా నాకనిపించింది.

నేను అనే ముందు ఆలోచించాల్సింది! తప్పుచేశాను. కారణం జయంతి ఇంటిపని, వంటపని పట్టించుకోదు. ఎప్పుడు ఏదితినాలని అనిపించినా, దోసెలు, పూరీలు, సమోసాలు, పరోటాలు ఏవైనా హోటల్నుండి తెప్పించేస్తుంది.

జయంతి వెంటనే నవ్వేస్తూ అంది “మా పక్కింట్లో బాబాగారి భజన అవుతుంది. చాలామందిని పిల్చారు వాళ్ళు. నన్ను కూడా నాకు తెల్సినవాళ్ళని పిలవమని చెప్పారు. రేపు సాయంత్రం నీకు వీలవుతుందా?”

“తప్పకుండా వస్తాను, ఎన్ని గంటలకి?”

“సాయంత్రం ఆరు నుండి ఏడు వరకు. అన్నట్టు చెప్పడం మర్చిపోయాను. ఆ భజనకి లలితాదేవిగారు కూడా వస్తున్నారు!”

“ఆవిడ ఎవరు?”

“ఆవిడ... దైవాంశ సంభూతురాలు. సాక్షాత్ ఆ లలితాదేవి అమ్మవారు ఆవిడకు

వుందంటారు అందరూ. క్రిందటిసారి మా పక్కింట్లో భజన అయినప్పుడు ఆవిడ వచ్చింది. నువ్వు వస్తే ఆవిడ్ని చూసినట్టు వుంటుంది. ఆశీర్వాదం కూడా తీసుకోవచ్చు."

"అలాగేవస్తాను, ఇంకేమైనా విశేషాలుంటే చెప్పవే."

"అది వచ్చిందంటే నాకు మంచి కాలక్షేపం."

"నీకీవిషయం తెలుసా?" అంది జయంతి.

"ఏ సంగతి? చెప్తేకదా తెలుస్తుంది!" అన్నాను నవ్వుతూ.

"ఇక్కడ అక్కయ్యపాలెంలో అవధూత వున్నాడు తెలుసా?"

"అవధూత అంటే?"

"అంటే సర్వసంగపరిత్యాగట. మా పక్కింటి రాజులావిడ అతన్ని చూడ్డానికి రమ్మని పిలిస్తే వెళ్ళాను. ఆ అవధూతకి నాలుగు వందల సంవత్సరాలట. కానీ చూడ్డానికి నలభై ఏళ్ళ వాడిలా వున్నాడు. గడ్డం కూడా నల్లగానే వుంది. పెళ్ళాం, ఇద్దరు పిల్లలు. పదేళ్ళ బాబు, ఎనిమిదేళ్ళ పాప!"

నాకు గట్టిగా నవ్వాలనిపించింది. నవ్వితే జయంతికోపం వస్తుందేమోనని ఊరుకున్నాను.

"అలాంటి అవధూతలు మనదేశంలో మూడువేల మంది ఉన్నార్ట."

"అలాగా. నన్ను రమ్మని పిలిస్తే నేనుకూడా వచ్చి చూసేదాన్నిగా," అన్నాను.

అవధూత! సర్వసంగపరిత్యాగి! సంసారం చేస్తున్నాడు! ఇద్దరు పిల్లలు! "సర్వసంగపరిత్యాగి"కి అర్థం తెలీదేమో దానికి! పోనీ ఇప్పుడు దానికి చెప్పి నేనేం సాధిస్తాను?! అయినా మనిషికి వందేళ్ళు దాటితేనే టి.వి.లో ఇంటర్వ్యూలు, గిన్నీస్ బుక్‌లోకి ఎక్కడాలు జరిగిపోతున్నాయి!! అలాంటిది నాలుగు వందల సంవత్సరాలు దాటిన అవధూత మన విశాఖపట్నం అక్కయ్యపాలెంలో వుంటే అందరూ తెలిసి ఊరుకున్నారా? ఆశ్చర్యంగా వుంది. జయంతి ఎవరేది చెప్పినా బ్లైండ్‌గా నమ్మేస్తుంది. దానికి భక్తి ఎక్కువ. భక్తి పేరు చెప్పడాన్ని ఈజీగా ట్రాప్ చేసేవచ్చు ఎవరైనా! నేను అలాంటివి నమ్మను. అలాగని దానితో వాదించను. ఎవరికి నచ్చిన మార్గంలో వాళ్లు వెళ్ళనీ. శాసించడానికి, తర్కించడానికీ, నా మార్గమే సరైనదని చెప్పడానికి నేనెవర్ని?! పైకి మాత్రం ఎంతో కుతూహలంతో వింటున్నట్టుగా ముఖం పెడతాను. నేను ఎప్పుడూ అంతే. ఎదుటివాళ్ళు 'తప్పు' చెప్పినా అది తప్పు అని అనను. అని వాళ్ళ మనసుని బాధపెట్టడం, వాళ్ళ తప్పుల్ని సరిదిద్దం నా అభిమతం కాదు. ఈ విషయంలో ప్రకాష్ ఎప్పుడూ నన్ను కోప్పడలేదు.

"నీ పద్ధతి, ఆలోచనా విధానం సరైంది కాదేమో మాధవీ! ఒక్కసారి ఆలోచించు. వాళ్ళ తప్పు వాళ్ళకి తెలిసేలా చెప్పకపోతే ఎప్పటికీ అది 'తప్పు' అని వాళ్ళు తెలుసుకోలేరు!" అంటారు.

"అయి ఉండొచ్చు. కానీ వాళ్ళు చెప్పింది విని, వాళ్ళ మూర్ఖత్వానికి, అజ్ఞానానికి మనసులో బాధపడ్డం తప్పితే వాళ్ళ మనసుని బాధపెట్టలేను," అంటాను నేను.

"ఇంకో విషయం నీకు చెప్పాలి మాధవీ!" అది ఎంతో ఉత్సాహంగా.

దానికి నా మనసు చదవడం రాదు. అందుకే బ్రతికిపోయాను!

"ఈ మధ్య తుని నుండి ఒక ఫోటోగ్రాఫర్ ఎక్స్‌కర్షన్‌కి వెళ్ళి అక్కడ ఒక పెద్ద గోతిలో అఖండమైన వెలుతురు మధ్య ఆంజనేయ స్వామిని చూశాడట. వెంటనే కెమెరాతో ఫోటో తీద్దామనుకునే లోపల అతను స్పృహ తప్పి పడిపోయాట్ట. అతని రెండు కళ్ళు ఆ కాంతికి తట్టుకోలేకపోయాయట. కె.జి.హెచ్‌లో జాయిన్ చేసినా అతను బ్రతకలేదట. ఆంజనేయస్వామి చిరంజీవి కదా, అక్కడున్నాడన్నమాట!"

"అంటే ఆ హనుమంతుడు ఇప్పటిదాకా ఎవ్వరికీ కనబడలేదా?" అడిగాను.

ఏం చెప్పాలో తెలీక నావైపు వింతగా చూసింది జయంతి.

మర్నాడు నేను జయంతి వాళ్ళింటికి వెళ్ళాను. మేమిద్దరం కల్సి వాళ్ళ పక్కింటికి వెళ్ళాం. అప్పటికే హాలంతా జనంతో నిండిపోయి వుంది. మాకు వెనక సీట్లు దొరికాయి.

జయంతి మోచేత్తో నన్ను పొడుస్తూ "అదుగో చూడు, ఆవిడే నేను చెప్పి లలితాదేవి!" అంది. అటు చూశాను. నుదుట పెద్ద కుంకుమ బొట్టు, నెరిసిన జుట్టు, ఎర్రటి పట్టుచీర, ఎర్ర జాకెట్టు, రెండుచేతులకి ఎరుపు, ఆకుపచ్చ గాజులు, మనిషి నిండుగా వుంది. జయంతి నెమ్మదిగా అంటున్నది "ఆవిడ్ని చూశావా మాధవీ! ఆవిడ్ని అందరూ లలితాదేవి అమ్మవారికి ప్రతిరూపం అనే అంటారు. మన సమస్యలు, కష్టాలు, రోగాలు ఏవైనాసరే ఆవిడ ఒక్కసారి మన నుదురు తాకిందంటే మన బాధలన్నీ తీరిపోతాయి! ఆవిడ మన మనసులో ఏముందో కనిపెట్టేస్తుంది. మనం నోరు విప్పి ఏమీ చెప్పక్కర్లేదు. అంతా ఆవిడే చెప్పేస్తుంది. అంతటి మహిమలు వున్నాయి ఆవిడలో!" అంది. నేను ఆశ్చర్యపోయి ఆవిడ్నే చూడసాగాను.

"మరొక విషయం! నలుపు రంగు కల్సిన ఏ బట్టలు వంటిమీద వేసుకున్నా అంటే లోపలి లంగా నలుపుదైనాసరే ఆవిడకి తెల్సిపోతుంది. అలా నలుపురంగు బట్టలు వేసుకున్న వాళ్ళని ఆవిడ తాకదు. దీవించదు. దగ్గరకు వెళ్ళదు."

"అదెలా సాధ్యం. ఇదంతా చాలా తమాషాగా వుంది," అన్నాను ఆశ్చర్యపోతూ.

"అదంతే మాధవీ! క్రిందటిసారి ఆవిడ



## ఇవ్వనంటే ఇవ్వను!

సిమ్రాన్ అలిగిందోచ్! తనకీ, ప్రస్తుత ప్రియుడికి జరిగిన గోరంత విషయాన్ని పత్రికలవాళ్ళు కొండంతలు చేసి రాశారని చాలా కోపమొచ్చింది. ఎంతమంది ఎలా పోయినా ఇప్పటి ప్రియుడు మాత్రం ఏమైనాసరే పెళ్ళాడతానని చెప్పిన మాట మీద నిలబడుతున్న సమయంలోనే పత్రికలవాళ్ళు తమ మధ్య మరింత అగాధాన్ని సృష్టించారని ఇక నుంచి ఎవ్వరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనంటే ఇవ్వనని అలిగేసింది. ఇంతకు ముందు కూడా ఓసారి సిమ్రాన్ ఇలాగే అలిగినట్టుంది కదూ!

వచ్చినప్పుడు ఏం జరిగిందో చెప్పనా, ఆవిడ వచ్చిందని చెప్తే నేను వచ్చాను ఇక్కడికి. ఆవిడ అందరికీ బొట్టుపెట్టి నుదురు తాకి దీవించి పంపుతున్నది. నన్ను మాత్రం పిలవలేదు. నా దగ్గరకు రాలేదు. నాలో టెన్షన్ పెరిగిపోయ్యింది. అప్పుడు చూసుకున్నాను నేను కట్టుకొన్న చీరని! ఆ చీరలో అక్కడక్కడ చిన్న నలుపురంగు గళ్ళు వున్నాయి. అంతే. వెంటనే ఇంట్లోకి వచ్చి ఆ చీర మార్చేసి మరొక చీర కట్టుకుని వెళ్ళాను. అప్పుడు ఆవిడ చిరునవ్వుతో నా దగ్గరకు వచ్చి బొట్టుపెట్టి ఆశీర్వదించింది! ఆవిడకి అన్ని పవర్స్ వున్నాయి తెలుసా!"

"అలాగా!" అన్నాను.

భజన పూర్తయింది. అందరూ ఆవిడ దగ్గరకు వెళ్తున్నారు బొట్టుపెట్టించుకుని దీవెనలందుకోవ డానికి. జయంతి కూడా వెళ్ళింది. రవికెల గుడ్డ, పసుపు, కుంకం, నూటపదహార్లు పెట్టి ఆవిడకి ఇచ్చింది. ఆవిడ జయంతిని దీవించింది. నాకు సడన్‌గా ఒక విషయం గుర్తుకొచ్చింది! వళ్లంతా చెమట్లు పట్టేశాయి! ఏం చెయ్యాలో తోచడంలేదు. జయంతి మాటల్నిబట్టి చూస్తే ఆవిడ ఖచ్చితంగా నన్ను పిలవదు, బొట్టు పెట్టదు, దీవించదు. జయంతి అక్కడ్నుంచి గట్టిగా పిలుస్తున్నది "రావే!" అంటూ. నేను గిల్టీగా ఫీలయ్యాను. కారణం - నా లోపలి లంగా నలుపుది!? ఇంతలో ఆవిడే నన్ను రమ్మని పిల్చింది. "రామ్మా! అక్కడే నిలబడిపోయావేం, రా," అని. నేను వెళ్ళాను. నాకు బొట్టుపెట్టి నా తలమీద చేయి వుంచి చాలాసేపు మనసులోనే ఏదో దీవించింది! నేను ఆశ్చర్యపోయాను. వెంటనే జయంతికి నల్ల లంగా గురించి చెప్పేద్దామనుకున్నాను. కానీ చెప్పలేదు. దాని నమ్మకాన్ని నేనెందుకు వమ్ము చెయ్యాలి! అందరూ లేచి ప్రసాదాలు అందుకుంటూ అటు ఇటు హడావుడిగా తిరుగుతున్నారు. ఇంతలో ఎవరో అన్నారు "చూడండి. సింహాసనం కదులుతోంది కదూ," అని.

వెంటనే జయంతి అటే చూస్తూ "అవునవును. కదుల్తోంది. బాబా మహిమ, అంతా!" అని లెంపలేసుకుంటూ సాష్టాంగపడింది. అప్పటికే అక్కడ అయిదారుగురు మూగారు.

"సింహాసనం కదలడం నాకు కనిపిస్తున్నది అంటే నాకూ కనిపిస్తున్నది" అంటూ.

నాకు మాత్రం కదలడం కనిపించలేదు. అయినా వాళ్ళతో వాదించడం ఇష్టంలేక ఊరుకున్నాను. ఒకవేళ "కనిపించలేదు" అంటే "నిజమైన భక్తి వున్నవాళ్ళకే అది కనిపిస్తుంది!" అని ఎవరైనా అనేస్తే నా పరువేం కాను?! సరిగ్గా ఆ టైంలోనే వాళ్ళ పక్కింటి ఆవిడకి లలితాదేవి పూనిందట. ఆవిడ ఒకటే ఊగిపోతున్నది. అందరూ చేతులెత్తి దణ్ణాలు పెట్టేస్తున్నారు. ఆవిడ అలా ఊగుతూనే అందరి ప్రశ్నలకి సమాధానాలు చెప్తున్నది. అంత పూనకంలోనూ ఆవిడ నన్ను చూసి నవ్వి పలకరించింది.

"ఏమండీ బాగున్నారా?" అని.

"ఆ" అన్నట్టుగా తలూపాను నేను.

పూనకం వచ్చిన మనిషికి కాస్సేపు వంటిమీద స్పృహ ఉండదు. మరి ఇదేమిటి??! అక్కడ జరిగేది చూడ్డమేకాని ప్రశ్నలు అడిగే హక్కు నాకు లేదు.

భక్తి అనేకరకాలు. కొంతమంది దేవుడ్ని మనసులోనే ధ్యానిస్తారు. "భగవంతుడా! నన్ను ఎల్లప్పుడూ కాపాడు. నాచేత పాపకర్మలను చేయించకు. నీతినీ నిజాయితీని తప్పకుండా, ఎవరికీ అన్యాయం చెయ్యకుండా, ఎవరి అన్యాయానికి గురికాకుండా వుండేలా చూడు. ఈ సంసార సాగరాన్ని దాటడానికి నాకు తోడుగా నిలువు," అని వీలున్నప్పుడల్లా మనసులోనే ప్రార్థిస్తారు.

మరికొంతమంది వంట పని, ఇంటి పని వదిలేసి, భర్త-పిల్లల్ని పట్టించుకోకుండా అదేపనిగా గంటల తరబడి పూజలు చేసేస్తూ, భారీ ఎత్తున నైవేద్యాలు పెట్టేస్తూ వాళ్ళు ఎంత భక్తులో నలుగురికీ తెలిసేలా ప్రవర్తిస్తారు!! ఇంకా కొంతమంది భజనలు పెట్టి పదిమందినీ పిల్చి ఆ టైంలో పూనకం వచ్చిందని ఊగిపోతూ ఉంటారు.

భజన చెయ్యడం అన్నది సత్కాలక్షేపమే. కాదనడం లేదు. భజన మనసుని ఆహ్లాదపరుస్తుంది. తాత్కాలికంగానైనా సమస్యలని మర్చిపోవచ్చు. అంతవరకైతే ఫర్వాలేదు. సమస్యలనుండి కాస్తంత ఉపశమనం పొందడానికి అక్కడకు వెళ్తే పూనకం పేరుతో దేవుడు అవి కావాలన్నాడు.. ఇవి కావాలన్నాడు అని చెప్పి వచ్చిన వాళ్ళని మొహమాటంలో పెట్టేసి కనకాన్ని, కానుకల్ని వసూలు చెయ్యడం.. ఇదంతా దోపిడి అని, అమానుషం అని నా ఉద్దేశం.

మరికొంతమంది అమ్మలని, బాబాలని అందర్నీ గుడ్డిగా నమ్మేసి మోసపోతూ వుంటారు. కానీ అది మోసం అని కూడా గ్రహించలేనంత అమాయకులు కూడా ఉన్నారు. "నా భక్తిలోనే ఏదో లోపం వుంది" అని మనసులో బాధపడతారే తప్ప నమ్మడం మానరు.

జయంతి అప్పుడప్పుడూ ఫోన్ చేస్తున్నది. అలా మరో నెల రోజులు గడిచిపోయాయి. ఒకరోజు జయంతి ఫోన్ చేసింది.


"మాధవీ! రేపు మా ఇంట్లో స్వామీజీకి పాదపూజ చేస్తున్నాం, నువ్వు తప్పకుండా రావాలి," అని.

రాత్రి ప్రకాష్ నాతో అన్నాడు "రేపు జయంతి వాళ్ళింట్లో ఏదో ఫంక్షన్ వుందట కదా! దానికోసమని జయంతి భర్త విజయకుమార్ మార్వాడీ దగ్గర వందకి నెలకి అయిదు రూపాయలు వడ్డీ చొప్పున పదివేల రూపాయలు అప్పుతీసుకున్నాడు."

"అయ్యో! అదేమిటి? అప్పులు చేసి పూజలు జరిపించాల్సిన అవసరం ఏమొచ్చింది? అయినా అలాంటివాళ్ళ మనసుల్ని మార్చడం చాలా కష్టం," అన్నాన్నేను.

సాయంత్రం అయిదు గంటలకి వెళ్ళాను వాళ్ళింటికి. ఇల్లంతా వచ్చినవాళ్ళతో హడావుడిగా వుంది.

హాలంతా రంగు రంగుల కాయితాలతో అందంగా అలంకరించారు. ఒక పెద్ద పళ్ళెంలో గులాబీలు, చేమంతులు వున్నాయి. మరొక పళ్ళెంలో అరటిపళ్ళు, ఏపిల్ పళ్ళూ వున్నాయి. పక్కనే అయిదు వెండి గిన్నెలున్నాయి. పంచామృతానిక్కావల్సిన పాలు, పెరుగు, నెయ్యి, తేనె వగైరాలన్నీ వాటిల్లో వున్నాయి. ఒక సింహాసనంలాంటి కుర్చీ అద్దెకి తెచ్చి వేశారు.



# (గళ్ల) నుడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | |
| 4 | ■ | | ■ | 5 | | ■ |
| 6 | | | ■ | ■ | ■ | 7 |
| | ■ | ■ | 8 | ■ | 9 | |
| ■ | 10 | 11 | | ■ | ■ | |
| 12 | ■ | | ■ | 13 | 14 | |
| 15 | | | | ■ | | ■ |

**పజిల్ చేరవలసిన తేదీ**

**22-11-2003**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

## ఆధారాలు:

కూర్పు : గుమ్మా ప్రసాదరావు

### అడ్డం

1. వికృతమైన మాత, కన్నతల్లి కాదు
3. ఇదో పేడో తేల్చేయండి
5. బొగ్గుకి ఆదిశక్తికి లంకె
6. స్వప్నం వస్తేనేం దీనితోనే రాస్తాము
9. కత్తెర చివర మరుగు చీర
10. భవంతి మొదలు నరికితే మిగిలేది అరణ్యమే
13. తిరగబడినా సంతోషమే
15. పటాసు, బలము కూడి ఉన్నది కాబట్టి అది సేనే!

### నిలువు

2. మేము మారాము అనడంలో మర్మమా?
3. ఎగతాళి ఎందుకు? ఎగ్గొట్టండి.
4. అవకరములో సగం పోగా కొంగ మిగులుతుంది
7. వెలుగుమయూరము
8. గడ్డికుప్ప
11. కథ పెద్దదై ఇలా తయారైంది
12. ఒక దిక్కు. తలకిందులైనందున లక్ష్మి మాయమైంది
14. వారు చెదరినా తీరం చేరటం ఖాయం

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ..........................................

చిరునామా..........................................

..........................................

..........................................

పిన్‌కోడ్ : [ ][ ][ ][ ][ ][ ]

**29-10-2003 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. హనీఫ్, ఒంగోలు
2. రాజ్యలక్ష్మి, ఆదిలాబాద్
3. ఎన్. కల్పవల్లి, వరంగల్
4. వి. లక్ష్మీప్రసన్న, గుడివాడ
5. కె. పావని, నాగార్జునసాగర్

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | మొ | ద | లు | ■ | మం | డ |
| గో | ■ | ను | ■ | ప | ది | ■ |
| కు | ను | కు | ■ | ■ | ■ | క |
| లం | ■ | ■ | జా | ■ | మూ | ర |
| ■ | గా | య | ము | ■ | ■ | ము |
| మా | ■ | ము | ■ | ఉం | డే | లు |
| త | ద్ది | న | ము | ■ | గ | ■ |

పాదాలు పట్టుకునే చోట ఒక చిన్న పీట వేసి దానిమీద పువ్వులు జల్లి వుంచారు. పక్కనే మరొక పళ్ళెంలో స్వామీజీకివ్వాల్సిన పట్టు పంచెలచాపు వుంది. అందరూ స్వామీజీ కోసం ఎదురు చూస్తున్నారు, పాద పూజకి అన్నీ రెడీ చేసింది జయంతి. రెండు పెద్ద గిన్నెల్లో పులిహోర, చక్కెరపొంగలి ఘుమఘుమలాడుతున్నాయి. అగరువత్తుల పరిమళం ఆ హాలంతా వ్యాపించింది మత్తుగా. జయంతి భర్త టాక్సీలో స్వామీజీని తీసుకు వచ్చాడు. టాక్సీ అల్లంతదూరంలో ఆగగానే అందరిలో ఆత్రం ఎక్కువైంది. వెనక మరో టాక్సీలో స్వామీజీ శిష్యులు దిగారు. టాక్సీ నుంచి స్వామీజీ చెప్పులతో దిగారు. కొంతదూరం నడిచి వచ్చారు. వీధి గుమ్మంలోనే ఆయన చెప్పుల్ని విప్పేసి పక్కన పెట్టారు. ఆయన చెప్పుల్ని పదిలంగా లోపలికి తీసుకువచ్చారు ఆయన శిష్యులు. ఆయన పాదాల్ని ఎవరూ తాకకూడదట. దూరంనించే ఆయన పాదాలు కడిగి ఆ నీళ్ళు శిరస్సున జల్లుకున్నారు జయంతి దంపతులు. స్వామీజీని స్వాగత వచనాలతో సాదరంగా లోపలికి తీసుకువచ్చారు. అందరూ జయంతి, ఆమె భర్త విజయకుమార్ల అదృష్టాన్ని కొనియాడుతున్నారు. జయంతి ముఖం సంతోషంతో వెలిగిపోతున్నది పెట్రోమాక్స్ లైటు లాగ! కట్టుకున్న కొత్త పట్టుచీర పమిటచెంగుని, స్టెప్స్ దగ్గర వున్న జరీ అంచుల్ని సరిచేసుకుంటూ గర్వంగా చుట్టూ చూసింది జయంతి. స్వామీజీ విప్పిన చెప్పుల్ని పువ్వులు జల్లిన పీటమీద ఒక పళ్ళెంలో ఉంచి పాలతో ఆ చెప్పుల్ని కడిగి ఆ పాలని ఒక వెండి గిన్నెతో పోసి అందరికీ తీర్థంలా ఇస్తున్నారు. ఆయన వాడుతున్న చెప్పుల్ని పాలతో కడగడం ఏమిటి?! ఆ పాలను తీర్థంలా సేకరించడం ఏమిటి?! అదంతా చూస్తూంటే నా కడుపులో వికారం మొదలైంది. నా దగ్గరకు తీర్థం తీసుకువచ్చారు ఎవరో. నేను తీసుకున్నానని అబద్ధం చెప్పాను. అసలు అక్కడున్న ఎవరూ ఎదిరించడం లేదేమిటి? వాళ్ళకి ఏమీ అనిపించడం లేదా? లేదా భక్తి పారవశ్యంలో పడి అలా చెయ్యడాన్ని పట్టించుకోవడం లేదా?!

భక్తి అంటే మరీ యింత ఘోరంగా ఉంటుందా?!

నా మనసు అర్థంకాని పజిల్‌లా తయారయింది.

స్వామీజీ వెంట తొమ్మిదిమంది శిష్యులు వచ్చారు. నేను వాళ్ళనే పరికించి చూస్తున్నాను. ఇద్దరు శిష్యులు బయటకు వెళ్ళారు. ఒక కాయితం మీద ఏదో వ్రాసి, ఆ కాయితాన్ని, కొంత డబ్బుని రెండోవాడికిచ్చి పంపడం, ఆ శిష్యుడు లోపలికి వచ్చి విజయకుమార్ చేతిలో ఆ డబ్బు వుంచి ఏదో చెప్పడం నా దృష్టిని

దాటిపోలేదు. విజయకుమార్ మైక్ దగ్గరకువచ్చి, "ఎవరో అజ్ఞాత భక్తులు స్వామీజీకి వెయ్యి రూపాయలు కానుకగా సమర్పించారు. వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలనిచ్చి కాపాడుగాక!" అన్నాడు. వెంటనే పక్కనున్న శిష్యుడు మైక్ అందుకుని "ఎవరైనాభక్తులు కానుకలు సమర్పించుకోవాలంటే సమర్పించుకోవచ్చు. స్వామివారి కృపకు పాత్రులవుతారు," అన్నాడు. స్వామీజీ ప్లే చేసిన ట్రిక్ నాకు అర్థమైంది.

మైక్‌లో అది వినగానే అక్కడున్న భక్తుల్లో కలకలం బయలుదేరింది. ఎవరు ఎంత ఎక్కువ డబ్బు స్వామివారికి కానుకగా చదివిస్తే వాళ్ళు అంత గొప్ప భక్తులన్నమాట! వచ్చిన భక్తుల్లో పోటీ పెరిగింది. వంద, రెండు వందలు, అయిదు వందలు, వెయ్యి వాళ్ళ శక్తికి మించి స్వామీజీకి సమర్పించుకుంటున్నారు! స్వామీజీ ఏభై రూపాయిల కంటె ఎక్కువ ఇచ్చిన భక్తులందరి పేర్లు మైకులోనే చదివించేస్తున్నారు. స్వామీజీకి సమర్పించుకుంటున్నారు! స్వామీజీకి బాగానే డబ్బు కూడింది. ఆయన ముఖంలోకి వింత వెలుగు వచ్చింది.

మైక్‌ని తిరిగి చేతిలోకి తీసుకుని "భక్తులారా! మీ ఆదరాభిమానాలకి, మీ భక్తి తత్పరతకి నా మనసు పులకించింది. ఆ భగవంతుని అనుగ్రహం సదా మీయందు వుండాలని ఆశిస్తున్నాను. భక్తులున్న చోట భగవంతుడు ఉంటారంటారు. ఇక్కడ నా నేత్రాలకి ఆ దేవదేవుడు ఆ పరమేశ్వరుడు కనిపిస్తున్నాడు. నేను ఆ భగవంతుడ్ని స్పష్టంగా చూడగల్గు తున్నాను," అనగానే అందరూ భక్తితో సాష్టాంగపడిపోవడం మొదలుపెట్టారు. జయంతి దంపతులు స్వామీజీ శిష్యులందరికీ ఒక్కొక్కరికీ మాటపదార్లు, ఒక శాలువ బహూకరించారు. స్వామీజీకి అయిదువేల రూపాయిలు, పట్టు పంచెలచాపు బహూకరించి సాష్టాంగ పడ్డారు. స్వామీజీ చిరునవ్వులు చిందిస్తూ వాళ్ళని ఆశీర్వదించారు.

జయంతి నవ్వుతూ నా వైపు చూసింది. ఆ నవ్వు స్వచ్ఛంగా లేదు! ఏదో కృత్రిమంగా అనిపించింది నాకు. మరి అక్కడ వుండాలనిపించలేదు. ప్రసాదం పుచ్చుకుని ఇంటికి వచ్చేశాను.

ఇదంతా నాకు నచ్చని వ్యవహారం!

ఇదొక అందమైన దోపిడీ.

మూర్ఖత్వంతో, అజ్ఞానంతో, మూఢ భక్తిలో పడి ఆలోచనాశక్తిని కోల్పోయిన అలాంటివాళ్ళందర్నీ ఏ దేవుడు రక్షిస్తాడు?!

ఇంటికొచ్చాక జరిగినదంతా ఆయనకి చెప్పాను.

"నువ్వు అసలు ఎందుకు వెళ్ళావు అలాంటి చోటికి?! వెళ్లడం, విమర్శించడం, మనసు పాడు చేసుకోవడం అలవాటయిపోయింది నీకు! అజ్ఞానం చెడ్డతనం కాదు. మోసం చేసేవాళ్ళు కూడా, నమ్మిన వాళ్ళు ఉంటేనే కదా మోసం చేస్తారు! అయినా ఎవరి ఖర్మకి ఎవరు కర్తలు!? అది పాపమో, పుణ్యమో, అజ్ఞానమో.. ఏదో ఒకటి మనం వాళ్ళజోలికి వెళ్ళకపోవడమే మంచిది," తిరిగి నన్నే కోప్పడ్డారు.


నాకు ఏడుపొచ్చింది. జరిగిన సంఘటనల్ని నా మనసు జీర్ణించుకోలేకపోతున్నది. జయంతికి నచ్చజెప్పడానికి ప్రయత్నించడం అన్నది మొండి గోడతో మాట్లాడ్డంలాంటిదే!!

"ఏదో చెయ్యాలి! వాళ్ళందరి మీదా తిరగబడాలి!" అన్నంత ఆవేశం వచ్చినా ఏమీ చెయ్యలేని అసమర్థత నాది! నా మానసిక సంఘర్షణ ఆ దేవుడు అర్థంచేసుకున్నట్టున్నాడు! కొద్దిరోజులకే స్వామీజీని చీటింగు కేసు క్రింద అరెస్టు చేసి జైల్లో పెట్టారని తెలిసింది! ఇప్పటికైనా జయంతిలాంటి వాళ్ళకి బుద్ధి వస్తుందనుకుంటే పొరపాటే. కొంతమంది అంత త్వరగా మారరు!

నాకు జయంతి మీద బాగా కోపం వచ్చింది. తిట్టడం, కొట్టడం, గట్టిగా అరవడం, కేకలెయ్యడం ద్వారా మన కోపాన్ని ప్రదర్శించవచ్చు అని అనుకుంటే పొరపాటు. కోపం ప్రదర్శించే పద్ధతుల్లో ఉత్తమమైనది "మౌనం". అందుకే నేను మౌనాన్ని ఆశ్రయించాను! జయంతి ఎన్ని సార్లు ఫోన్ చేసినా నేను లేనని చెప్పించాను! ✱

## అలా చూపించడం నాకూ చేతవును

ఎక్స్‌పోజింగ్ చేయడంలో బిపాసాకి సాటి లేదని ముంబాయి సినీజనమంతా కోడై కూస్తుంటే, లారాదత్తా మాత్రం "ఎక్స్‌పోజింగ్ చేయడంలో గొప్పేముంది. మన అందాన్ని ఉన్న దున్నట్లు చూపించడంలో తప్పేమీ లేదు. కొంత మంది ఒక్కసారి ఎక్స్‌పోజింగ్ చేశారో లేదో, పెద్ద హీరోయినయిపోయిందని తెగ రాసేస్తారు పత్రికల వాళ్ళు. అలా చూపించడం నాకూ చేతనవును. నేనూ పెద్దహీరోయిన్ అయిపోయినట్లు రాస్తారా?" అంటూ తన అక్కసును వెళ్ళగక్కింది లారా. అంటే బిపాసాకి గట్టిపోటీయే వస్తున్నట్లుంది.





## షర్బానీ ముఖర్జీ విజృంభణ

రాణీముఖర్జీ కజిన్ షర్బానీ ముఖర్జీ ఇక విజృంభించబోతోందట. అప్పుడెప్పుడో బోర్డర్ సినిమాలో నటించిన ఈ గుమ్మ తరువాత రెండు మ్యూజిక్ ఆల్బమ్‌లలో చేసింది. మళ్ళీ వెండితెర పిలవడంతో మరో సెక్స్‌బాంబ్‌ని చూసే భాగ్యం ప్రేక్షకులకు కల్పిస్తానని అమాయకంగా మొహం పెట్టి చెప్పింది లలన.